# సింగిల్ పేజీ కథలు

## అనగా అనగా ఒక చేప

అనగా అనగా ఒక చేప. ఆ చేపకి ఏడు పిల్లలు. ఆ ఏడు చేపపిల్లలూ వేటకి వెళ్ళి ఏడుగురు రాకుమారుల్ని పట్టి తెచ్చాయి. అప్పుడు ఆ ఏడుగురు రాకుమారుల్ని పండేసాయి. వాళ్ళలో ఒక రాకుమారుడు పండలేదు. అంటే, పండితుడు కాలేదన్నమాట!

"రాకుమారా! రాకుమారా! నువ్వెందుకు పండలేదు" అని అడిగింది చేప.

"గురువుగారు చదువు చెప్పలేదు" అన్నాడు రాకుమారుడు.

"గురువుగారూ! గురువుగారూ! ఎందుకు చదువు చెప్పలేదు" అని అడిగింది చేప.

"స్కూలు మేనేజరు జీతం ఇవ్వలేదు" అన్నాడు గురువుగారు.

"మేనేజరుగారూ! మేనేజరుగారూ! గురువుగారికి జీతం ఎందుకివ్వలేదు?" అని అడిగింది చేప.

"బ్యాంకు వాళ్ళు డబ్బులు లేవన్నారు!" అన్నాడు మేనేజరు.

"బ్యాంకు వాళ్ళూ! బ్యాంకువాళ్ళూ! డబ్బులెందుకు లేవు?" అని అడిగింది చేప.

"వ్యాపారి బ్యాంకులో డబ్బు వేయలేదు" అన్నారు బ్యాంకువాళ్ళు.

"వ్యాపారీ! వ్యాపారీ! బ్యాంకులో ఎందుకు డబ్బు వేయలేదు?" అని అడిగింది చేప.

"పారిశ్రామికుడు సరుకులు తయారుచేయలేదు" అన్నాడు వ్యాపారి.

"పారిశ్రామికా! పారిశ్రామికా! సరుకులెందుకు తయారుచేయలేదు?" అని అడిగింది చేప.

"మంత్రిగారు లైసెన్సు ఇవ్వలేదు" అన్నాడు పారిశ్రామికుడు.

"మంత్రిగారు! మంత్రిగారు లైసెన్సు ఎందుకివ్వలేదు" అని అడిగింది చేప.

"శంఖుస్థాపన చేయటానికి వచ్చాను. ఇంకా రాయి రాలేదు" అన్నాడు మంత్రిగారు.

"రాయీ! రాయీ! నువ్వెందుకు రాలేదు?" అని



అడిగింది చేప.

"పాతమంత్రిగారు లోతుగా పాతేసారు. కూలివాడింకా పైకి పీకలేదు" అంది రాయి.

"కూలివాడా! కూలివాడా! రాతినింకా పీకలేదేమిరా?" అని అడిగింది చేప.

"కంట్రాక్టరు కూలి డబ్బులివ్వలేదు" అన్నాడు కూలివాడు.

"కంట్రాక్టరూ! కంట్రాక్టరూ! కూలి డబ్బులెందుకివ్వలేదయ్యా!" అనడిగింది చేప.

"ఇంజనీరు బిల్లు పాసు చెయ్యలేదు" అన్నాడు కంట్రాక్టరు.

"ఇంజనీరూ! ఇంజనీరూ! బిల్లెందుకు పాసు చేయలేదు?" అని అడిగింది చేప.

"గవర్నమెంటు ఫండ్సు సాంక్షను చేయలేదు" అన్నాడు ఇంజనీరు.

"గవర్నమెంటు! గవర్నమెంటు! ఫండ్సు ఎందుకు సాంక్షను చేయలేదు?" అని అడిగింది చేప.

"షావుకారు పన్నుకట్టలేదు" అంది గవర్నమెంటు.

"షావుకారూ! షావుకారూ! పన్నెందుకు కట్టలేదు?" అని అడిగింది చేప.

"రైతు పంటనమ్మలేదు" అన్నాడు షావుకారు.

"రైతన్నా! రైతన్నా! పంటనమ్మావుకాదేమి?" అని అడిగింది చేప.

"మరి పంట పండలేదే పెద్దచేపా" అన్నాడు రైతు.

"పంటమ్మా! పంటమ్మా పండావు కాదేమమ్మా?" అని అడిగింది చేప.

"నేనేం చేయను. వర్షం కురవలేదు" అంది పంట.

"వర్షమా! వర్షమా! నువ్వెందుకు కురవలేదు?" అని అడిగింది చేప.

"కప్ప బెకబెకమనలేదు" అంది వర్షం.

"కప్పా! కప్పా! గొప్ప కాకపోతే నువ్వెందుకు బెకబెకమనలేదు?" అని నిలదీసి అడిగింది చేప.

"మీ చిన్న చేప నన్ను వేవే అని వెక్కిరిస్తే నేనెందుకు బెకబెకమంటాను?" అని మూతి ముడిచింది కప్ప.

కథ కంచికి మనమింటికి!

–తటవర్తి రామచంద్రరావు,
కె-బ్లాక్, 31-డి,
సాకేత్, న్యూఢిల్లీ-110 017.

## మూడో ఇల్లు

చేస్తున్న పని ఆపి మేనేజర్ మేనేజర్ రూమ్‌వైపు వెళ్ళాడు రాజేంద్ర.

ఫైలు చూస్తున్న మేనేజర్ "మే ఐ కమిన్ సర్" అన్న రాజేంద్ర గొంతు విని తలెత్తి "రావోయ్ రాజేంద్రా! టేక్ యువర్ సీట్!" అన్నారు.

"థాంక్యూ సర్" అంటూ కుర్చీలో కూర్చున్నాడు.

"ఆ...రాజేంద్ర! నువ్వు హౌస్ లోన్ కోసం పెట్టిన అప్లికేషన్ ఇప్పుడే చూసాను. అవునూ. నువ్వు ఇప్పుడు వుంటున్నది సొంత ఇంట్లోనే అనుకుంటాను. మరి ఇప్పుడు హౌస్‌లోన్ ఏంటి? మరో ఇల్లు కడతావా?" ...గారు మేనేజర్.

"అవును ...ర్. అది మా నాన్నగారు కట్టించి ఇచ్చి... మన స్టాఫ్ అంతా కల్సి తీసుకున్న ఫ్లా... వున్నాయి కదా సార్. అక్కడ నా ప్లా...లో ఇల్లు కడదామని లోన్‌కి అప్లై చేసాను. ...కు ఇద్దరు అబ్బాయిలు కదా సర్. ఈ ...ల్లు కూడా కట్టేస్తే ఇద్దరికీ చెరొకటి వుం...ందని..." మేనేజర్‌తో చెప్పాడు రాజే...ద్ర.

"మంచి ...లివైనవాడివే. సర్వీస్‌లో వుండగానే ఇద్దరు పిల్లలకి ఇళ్ళు సిద్ధం చేస్తున్నావు. సరే వీలైనంత త్వరలో నీ లోన్ శాంక్షన్ అయేటట్లు చూస్తాను" రాజేంద్రతో చెప్పారు మేనేజర్.

నెలరోజుల తర్వాత మేనేజర్ రాజేంద్రని పిలిచి "నీ లోన్ శాంక్షన్ అయిందోయ్. వారంరోజుల్లో చెక్ నీ చేతికొస్తుంది. ఇంక ఇంటి పని మొదలుపెట్టవచ్చు" చెప్పారు మేనేజర్.

ఇంటికి వెళ్ళి "లక్ష్మీ! లక్ష్మీ!" అని పిలిచాడు భార్యని.

"ఏంటండీ! ఎందుకలా గట్టిగా పిలుస్తున్నారు? ఏం జరిగింది?"

"మనం కొత్తగా కట్టబోయే ఇంటికి లోన్ శాంక్షన్ అయిందోయ్" ఆనందంగా చెప్పాడు రాజేంద్ర. అప్పట్నుంచి భార్యాభర్తలిద్దరూ రోజూ వాళ్ళు కట్టబోయే కొత్త ఇంటి గురించే మాట్లాడుకోసాగారు. ఎక్కడెక్క ఏమేమి పెట్టాలి, ఎలివేషన్ ఎలా వుండాలి? ఫ్లోరింగ్ ఏది వేయించుకోవాలి అంటూ.


రాజేంద్ర వాళ్ళ నాన్నగారు రెవిన్యూ శాఖలో పనిచేసి రిటైర్ అయ్యారు. అతనికి ఇద్దరు కుమారులు. పెద్దకొడుకు రాజేంద్ర, చిన్నకొడుకు సురేంద్ర. కొడుకులిద్దరివీ గవర్నమెంట్సు జాబ్సే. రాజేంద్ర తండ్రి రిటైర్ అయ్యాక వచ్చిన డబ్బుతో రెండు పోర్షన్సు కట్టి ఇద్దరి పేరా చెరో ఇల్లు

ప్రాయించి ఇచ్చేసారు. పెళ్ళిళ్ళవగానే అన్న దమ్ములిద్దరూ ఎవరి వాటాలో వారు వుంటున్నారు. రాజేంద్ర అమ్మ, నాన్న మాత్రం అతను సర్వీసులోవుండగా కట్టుకున్న ఇంటిలో వుంటున్నారు. పెళ్ళిళ్ళయ్యాక రాజేంద్ర, సురేంద్ర ఎవరి దారి వారు చూసుకున్నారేగానీ తల్లి తండ్రిని తమతో వుండమని ఎవరూ చెప్పలేదు.

రాజేంద్రకి ఇద్దరు కొడుకులు కిరణ్, కార్తీక్. కిరణ్ సెవెంత్, కార్తీక్ ఫిఫ్త్ చదువుతున్నారు. కొత్త ఇల్లు కట్టడం మొదలెట్టిన దగ్గర్నుంచి తల్లిదండ్రులిద్దరి మధ్య ఎప్పుడూ ఇంటిని గురించిన టాపిక్ మాత్రమే ఉండడం రోజూ గమనిస్తున్నాడు కిరణ్.

ఎనిమిది నెలల్లో రాజేంద్ర ఇల్లు పూర్తయిపోయింది. గృహప్రవేశం భారీ ఎత్తున ఏర్పాటుచేసాడు. ఆఫీస్ స్టాఫ్, బంధువుల్ని, అందర్నీ ఆహ్వానించాడు. వచ్చిన వాళ్ళంతా సర్వీస్‌లో వుండగానే రెండు ఇళ్ళు సంపాదించిన అతని అదృష్టాన్ని, ఇంటిని ఎంతో అందంగా కట్టించిన అతని టేస్ట్‌ని పొగుడుతూనే వున్నారు. భోజనాలయ్యాక బయల్దేరిన వారందరికీ సాదరంగా వీడ్కోలు పలికారు రాజేంద్ర దంపతులు.

ఇప్పుడు వుంటున్న ఇల్లు అద్దెకిచ్చేసి కొ ఇంట్లోకి మారిపోదామని కోరింది లక్ష్మి. అ కోరికను కాదనలేకపోయాడు. తనకి కు కొత్త ఇల్లు అనుభవించాలనే వుంది.



ఇ మారడానికి ఒక్కొక్కటిగా సామాన్లు ుతుండగా కిరణ్ అతడి దగ్గరికి ్చాడు. "డాడీ! నేనొక్కటి అడుగుతాను ురా" అన్నాడు.

"ఏంటిరా అడుగు" అన్నాడు జేంద్ర.

"మనకి రెండిళ్ళు ఎందుకు డాడీ" ్నించాడు తండ్రిని.

"మీరు ఇద్దరు అన్నదమ్ములు కదరా! నీకొక ఇల్లు, తమ్ముడుకొక ఇల్లు ఉంటుందని" నవ్వుతూ చెప్పాడు రాజేంద్ర.

"మరి, మరి మూడో ఇల్లు ఎప్పుడు కడతారు?" అడిగాడు కిరణ్.

"మూడో ఇల్లా! అదెందుకురా?" మళ్ళీ నవ్వాడు రాజేంద్ర.

"మరి తాతగారు మీకు, బాబాయ్‌కి రెండిళ్ళు కట్టించి ఇచ్చి, వాళ్ళకి మరో ఇల్లు వుంది కనుక అక్కడ వుంటున్నారు. మరి మేం పెద్దయ్యాక మా ఇద్దరికీ రెండిళ్ళు ఇచ్చేస్తే మరి మీరు, అమ్మ ఎక్కడుంటారు?"

సూటిగా ప్రశ్నించాడు కిరణ్. ఆ ప్రశ్నలోని వాడి రాజేంద్రకి తగలవలసిన చోటే తగిలింది. కొడుకుమాటల్లోని సత్యాన్ని జీర్ణించుకోలేక ఏమీ సమాధానం ఇవ్వలేక మౌనంగా వుండిపోయాడు.

తల్లీ, తండ్రిని పట్టించుకోకుండా తమ స్వార్థం చూసుకున్న తమ సంకుచిత స్వభావాన్ని తెలిసేటట్లు చేసాడు కిరణ్. ఈరోజు మీరు అనుసరించిన మార్గాన్నే రేపు మేము కూడా అనుసరిస్తాము సుమా! అన్న హెచ్చరిక వినబడింది కిరణ్‌మాటల్లో. తల్లిదండ్రుల యెడ పిల్లల బాధ్యత చిన్నవాడివైనా చక్కగా గుర్తుచేసావు కిరణ్. థాంక్యూ మైబోయ్ అంటూ మనసులోనే కొడుకుని అభినందించాడు రాజేంద్ర.

కొత్త ఇంట్లోకి తమతోపాటు మామ్మ, తాతగారిని కూడా తీసుకొచ్చిన రాజేంద్ర వైపు ఎంతో సంబరంగా చూసాడు కిరణ్. కిరణ్ కళ్ళలో కోటికాంతులు కనబడ్డాయి రాజేంద్రకి.

**-వై.సాయిలక్ష్మి**
45-35-14/2,
జగన్నాథపురం, అక్కయ్యపాలెం,
విశాఖపట్నం-16.

# ఫిఫ్టీ ఫిఫ్టీ

తిథి వార నక్షత్రాలేవీ తెలియడం లేద ూ కొత్త పంచాంగం క్యాలెండరు పట్టుకురమ్మని వా రోజులై పోరుతోంది శ్రీమతి. ఏరోజుకారోజు కొని తెద్దా నే అనుకుంటున్నా గుర్తుండి చావడం లేదు. అందు ఆవేళ ఆ విషయం గట్టిగా గుర్తు పెట్టుకుని ఆఫీసు ు ుపోగానే అటు నుంచి అటు బజారుకెళ్ళి క్యాలండరు ొన్నాను. దాని మీద జాతకరత్నం, జాతకశిరోమణి శివయ సిద్ధాంతి గారిచే గుణించబడినది అని వుంది. అది చూసి ాక్ తిన్నాన్నేను. మా శివగాడు ఉన్నట్లుండి జాతకశిరోమ ఎప్పుడైపోయాడా అనిపించింది.

మొన్నమొన్నటి వరకు కాలేజీలో ఒకే ంచీమీద కూర్చుని చదువుకున్నాం. మూడేళ్ళు ఉ గవేటలో గడిపాం. నా అదృష్టం బాగుండటంతో గ్రూప్ ్తి రాయగానే నన్ను ఉద్యోగం వరించింది. వాడు మ ం ఇంకా నిరుద్యోగ పర్వంలోనే ఉన్నాడు. మరి జా శాస్త్రాన్ని ఎప్పుడు అభ్యసించాడో నా ఊహకు అందడం ేదు.

ఆలోచిస్తూ మెదడు పాడుచేసుకునే బ ు వాడినే అడిగేస్తే పోలా అనిపించింది. మరునాడే వాడి ెళ్ళాను. ఇప్పుడు వాడి గెటప్ కూడా మారిపోయిం ప్యాంటు షర్టుకు బదులు పంచె లాల్చీ, మెడలో రుద్రాక్షలు. చెవులకు పోగులు, నుదుట కుంకుమ బొట్టు అచ్చంగా శాస్త్రులవారి మల్లె కనిపిస్తున్నాడు. నన్ను చూడగానే ఆప్యాయంగా పలకరించి లోపలకు తీసుకెళ్ళాడు.



"ఔనూ, నిన్నటి దాకా కెమిస్ట్రీ, ఫిజిక్సూ చదివిన వాడివి ఒక్కసారిగా ఎస్ట్రాలజిస్ట్ ఎలా అయిపోయావురా?" అని అడిగాను.

అందుకు వాడు చిరునవ్వు నవ్వుతూ "ఏం అవకూడదా?" అంటూ ఎదురు ప్రశ్న వేసాడు.

"అది కాదు నా ఉద్దేశం. దేనికైనా కొంత సమయం పడుతుంది కదా మరి నువ్వు ఇప్పటికిప్పుడు జాతక శిరోమణి ఎలా అయిపోయావా అని"

"నువ్వు నా ఆప్తమిత్రుడివి గనుక చెప్తున్నాను. ఎవరితో అనకు సుమా! పంచాంగకర్తలు రాసిన పంచాంగాలలోని తిధుల వేళల్లో పది పదిహేను నిమిషాలు అటు ఇటుగా మార్చేసి నా పేరున ప్రింటు చెయ్యమన్నాను నాకు పరిచయమున్న ప్రెస్‌వాణ్ణి. అంతే, అవి హాట్‌కేకుల్లా అమ్ముడైపోతున్నాయి." చేస్తున్న పనిని దాచకుండా చెప్పేసాడు శివుడు.

"అది సరే, నీ దగ్గరకెవ్వరైనా వచ్చి పెళ్ళి ముహూర్తాలు పెట్టమని గాని, జాతకం రాసిపెట్టమనిగాని అడిగితే ఏం చేస్తావప్పుడు? నీ బండారం బయటపడిపోదూ!"

"ఆ బెంగేమీ నీక్కర్లేదు. వధూవరుల వివరాలు నోట్ చేసుకుని వారం రోజుల తర్వాత రమ్మంటాను. ఈలోగా ఏ సిద్ధాంతి చేతో జాతక చక్రం గీయించేసి నా లెటర్ పాడ్ మీద దానిని కాపీ చేసి వచ్చిన వ్యక్తికి ఇచ్చేస్తాను. ఇక్కడ వంద తీసుకుంటాను, అక్కడ యాభై పారేస్తాను. నాకు అతడికి ఫిఫ్టీ ఫిఫ్టీ..దట్సాల్. మరి నేనూ బ్రతకాలా? కోటి విద్యలు కూటి కొరకే అని వూరికే అన్నారా పెద్దలు" అంటూ అసలు రహస్యాన్ని బహిర్గతం చేసాడు శివుడు.

**-దూరి వెంకటరావు**
25-10-30, దాసన్నపేట,
విజయనగరం-535002.